క్లుప్తంగా

రేపు గోదావరికి హారతి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం పరిధిలోని గోదావరికి ఈనెల 17న హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈఓ మారుతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పౌర్ణమి సందర్భంగా ఈకార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

నియామకం



రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో స్నేహ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు నామాల వినయ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. స్నేహ యూత్ అధ్యక్షుడిగా ఆవుల రాజు, ప్రధాన కార్యదర్శిగా ఆవుల రాజేశ్, ఉపాధ్యక్షుడిగా పప్పుల యువరాజు, లింగంపల్లి కృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. యూత్ ద్వారా గ్రామంలో చేసే మంచి పనులు భవిష్యత్‌లో కూడా కొనసాగుతాయన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నిధులు మంజూరు చేయాలి

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవనం ప్రహరీ నిర్మాణానికి రూ.30లక్షల నిధులు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు మహదేవపూర్‌లో శనివారం రాత్రి ఆల్‌ఇండియా అంబేడ్కర్‌సంఘం నాయకులు మేరుగులక్ష్మణ్, లింగాల రామయ్య, వెంకటేశ్వర్లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత



కాటారం(మహాముత్తారం): మహాముత్తారం మండలం మీనాజీపేటలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ భాస్కర్ ఆదివారం తెలిపారు. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారనే సమాచారం మేరకు దాడి చేసి 20 క్వింటాళ్ల బియ్యం స్వాధీనపర్చుకున్నట్లు పేర్కొన్నారు. 44 బస్తాల రేషన్‌బియ్యంను సీజ్ చేసి స్థానిక డీలర్ స్వప్నకు అప్పగించినట్లు తెలిపారు. బియ్యం నిల్వ చేసిన సారయ్యపై కేసు నమోదు చేసినట్లు రెవెన్యూ అధికారులు వివరించారు.

నియామకం


చిరంజీవి, అధ్యక్షుడు


సారయ్య, ఉపాధ్యక్షుడు

వాజేడు: మండల ఆటో యూనియన్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల పూడి విక్రాంత్ సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిమిడి చిరంజీవి, ఉపాధ్యక్షుడిగా కుప్ప సారయ్య, కార్యదర్శిగా కోగిల రాజు, కోశాధికారిగా ఇల్లెందుల వేణు, కమిటీ సభ్యులుగా లొటిపెట్ల నాగరాజు, మడప విజయ్, జనగం కేశవరాజు, దనపనేని విశ్వనాథ్, అశోక్, తుమ్మ నరేష్, కుమ్మరి సరబాబు, తోకల జ్యోతి బాబు, నల్లబోయిన చందు, మారిబోయిన మహేష్‌ను ఎన్నుకున్నారు.

డబ్బుల అప్పగింత

కన్నాయిగూడెం: పంచాయతీ చేస్తానని మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కావిరి రమేశ్ బాధితురాలి దగ్గర తీసుకున్న రూ.30 వేలను ఎస్సై ఇప్పించారు. బాధితురాలు ఆశిరెల్లి చిలుక తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెనకు చెందిన తన వద్ద నుంచి భూ తగాద పంచాయతీ చేస్తామని చెప్పి రమేశ్ సంవత్సరం క్రితం రూ.30 వేలు తీసుకున్నట్లు తెలిపారు. ఎంత అడిగిన ఇవ్వక పోవడంతో కన్నాయిగూడెం ఎస్సై వెంకటేశ్‌ను ఆశ్రయించానని వెంటనే స్పందించి తనకు సంతోష్ వద్ద నుంచి ఇప్పించినట్లు తెలిపారు.

గుండెపోటుతో యువకుడి మృతి


రాజేందర్(ఫైల్)

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు మంథని రాజేందర్(37) గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. అంగడిబజార్ వినాయక మండపం వద్ద అస్వస్థతకు గురికావడంతో మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పల్లె ప్రకృతి వనంపై పట్టింపేది?

- పిచ్చిమొక్కలు, గడ్డితో నిండిన ప్రకృతి వనాలు
- పట్టించుకోని అధికారులు


పిచ్చి మొక్కలతో నిండిన అంకుషాపూర్ పల్లె ప్రకృతి వనం

టేకుమట్ల: పట్టణాలకు దీటుగా పల్లెల్లో పార్కులు ఉండాలనే లక్ష్యంతో ప్రతీ గ్రామాల్లో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో పల్లె పకృతి వనాలను ఏర్పాటు చేశారు. పల్లెల్లో సైతం పార్కులను ఏర్పాటు చేయడంతో ప్రధాన రోడ్ల వెంట ఉన్న పల్లె ప్రకృతి వనాలలో ఎంతో మంది ప్రయాణికులు, పాదచారులు సేదతీరేవారు. కానీ పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చిమొక్కులు, గడ్డి ఏపుగా పెరిగి కనీసం కూర్చునేందుకు సైతం అనువుగా లేకుండా పోయింది. మండలంలో 24 గ్రామ పంచాయతీలుండగా పది లోపు పల్లె ప్రకృతి వనాలు మాత్రమే వినియోగంలో ఉన్నాయి. మండలంలోని ఏడు గ్రామాల్లో గర్మిళ్లపల్లి మినహా మిగతా గ్రామాల్లో బృహత్‌పల్లె ప్రకృతి వనాల అడ్రస్సే లేదు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలకు రూ.ఒక లక్ష నుంచి 10లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ ప్రస్తుతం పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారడంతో పాటు, ప్రజాధనం దుర్వినియోగం కావడంతో పాటు, కొన్ని చోట్ల మందుబాబులకు అడ్డాగా మారాయని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు గడ్డిని తొలగించి వినియోగంలోకి తీసుకురావాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మద్యం తాగుతున్నారు..



పల్లె ప్రకృతి వనాలను అనువుగాని స్థలంలో ఏర్పాటు చేయడంతో ప్రజలు మద్యం తాగుతున్నారు. పిచ్చి మొక్కలు పెరగడంతో కూర్చునేందుకు అనువుగా లేవు. పల్లె ప్రకృతి వనాల్లో వాకింగ్ ట్రాక్, పిల్లలకు ఆటలాడేందుకు వివిధ రకాల వస్తువులను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

\- ఎరివెల్లి మహేష్, టేకుమట్ల

అందుబాటులోకి తీసుకొస్తాం..



మండలంలోని అన్ని గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలను అందుబాటులోకి తీసుకువస్తాం. వర్షాల వల్ల కొన్ని పల్లె ప్రకృతి వనాల్లో గడ్డి, పిచ్చిమొక్కలు ఉన్నవి. వాటిని గ్రామ పంచాయతీ సిబ్బందితో తొలగిస్తాం. ఇప్పటికీ చాలా వరకు పల్లె ప్రకృతి వనాలు వినియోగంలో ఉన్నాయి.

-పలాస అనిత, ఎంపీడీఓ, టేకుమట్ల

'లక్ష్మారెడ్డి గొప్ప మనసున్న వ్యక్తి'


లక్ష్మారెడ్డి విగ్రహం ఆవిష్కరిస్తున్న పుట్ట మధుకర్

కాళేశ్వరం: ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప వ్యక్తి బండం లక్ష్మారెడ్డి అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బండం లక్ష్మారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో మల్లారం గ్రామానికి చెందిన మల్హర్‌రావు ప్రస్తుతం బొమ్మాపూర్‌కు చెందిన లక్ష్మారెడ్డినే చూస్తున్నానని, తన చిన్నతనంలో మల్హర్‌రావు చనిపోతే అనేక మంది తమ ఇళ్లలో మల్హర్‌రావు ఫొటో పెట్టుకున్నారన్నారు. ప్రస్తుతం గ్రామస్తులు బంధం లక్ష్మారెడ్డిని హృదయాల్లో దాచుకున్నారని అన్నారు. తొమ్మిదేండ్ల పాటు అధికార పార్టీలో ఉన్నాడని, ఏనాడు ఆయనలో ఆవేశం చూడలేదన్నారు. లక్ష్మారెడ్డి విగ్రహం ఏర్పాటు కోసం గ్రామస్తులంతా సమిష్టిగా ఎంతో కృషి చేశారని, ప్రజల సహకారంతోనే విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. మాజీ సర్పంచ్‌లు శ్రీపతిబాపు, వసంత, పార్టీ నాయకులు జవ్వాజీ తిరుపతి, అలీంఖాన్, గీతాబాయ్, మోహన్‌రెడ్డి, జక్కు రాకేశ్ ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదు చేపడుతున్న నాయకులు

కాటారం: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో వాణిజ్య, వ్యాపార సముదాయాలతో పాటు ఇంటింటా తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. వ్యాపారులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీజేపీ సభ్యత్వం తీసుకుంటున్నారని నాయకులు తెలిపారు. మండలంలో 4వేల సభ్యత్వాలు చేపట్టడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసాల రాజేంద్రప్రసాద్, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు దుర్గం తిరుపతి, నాయకులు జిల్లెల శ్రీశైలం, బొంతల రవీందర్, కొండ రాము తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బీమా నిర్ణయంపై హర్షం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): దేశ వ్యాప్తంగా ఉన్న 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్‌భవ భారత్ పథకం వర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వెంగళరావుపేట గ్రామంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి రమేష్, రాజు, కోగిల శ్రీను, చిట్టెం ఈశ్వరావు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా కేజీకేఎస్


గండు సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మృతుల కుటుంబాలకు కల్లుగీత కార్మిక సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య, కార్యదర్శి గుండెబోయిన రవికుమార్ అన్నారు. మండలంలోని కాటాపూర్‌లో అప్పుల బాధతో మృతి చెందిన రాంగాని లక్ష్మీనారాయణ, ఇటీవల మృతి చెందిన గండు సీతమ్మ కుటుంబాలను వారు కల్లుగీత కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆదివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుల బాధతో మనోవేదనతో గుండెపోటుకు గురై మృతి చెందిన గీతకార్మికుడు రాంగాని లక్ష్మీనారాయణ కుటుంబానికి ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మల సమ్మయ్య, కాటాపూర్ కల్లు గీత సొసైటీ అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, నాయకులు పాలకుర్తి బాబు పాల్గొన్నారు.

సాయుధ పోరాటంలో ఎర్రజెండా పాత్ర కీలకం


దామోదర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

శాయంపేట : తెలంగాణ సాయుధ పోరాటంలో సీపీఐ కీలకపాత్ర పోశించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే భిక్షపతి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలను ఆదివారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి బత్తిని సదానందం, సహాయ కార్యదర్శి అనుకారి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, గుడిసె వాసులు ఎర్ర జెండాలతో డప్పుచప్పుళ్ల నడుమ స్థానిక అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాయుధ పోరాటయోధులు, సీపీఐ నాయకులు, అమరజీవి కామ్రేడ్ అనుకారి దామోదర్ స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడేందుకు కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభ ఏర్పాటు వీరోచిత పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అనంతరం కామ్రేడ్ అనుకారి దామోదర్ సతీమణిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, నదునూరి అశోక్, స్టాలిన్, నాయకులు రవి, రాజేందర్, అంకూషావళి, గౌసియా, రమేష్, శ్యామ్, గట్టయ్య, భూషనం, గుడిసెవాసులు పాల్గొన్నారు.

గురువుల ఆత్మీయ సమ్మేళనం

పరకాల : మండలంలోని నాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడుతరాల గురువుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆదివారం నాగారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన మూడుతరాలకు చెందిన 50 మంది ఉపాధ్యాయులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. నాగారంలో పుట్టిన ఉపాధ్యాయులు, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను (రిటైర్డ్ ఉపాధ్యాయులు) కలకొండ కృష్ణమూర్తి, చల్లా ముకుందారెడ్డి, కలకొండ శ్రీశైలం, మార్క శంకర నారాయణ, పింగిళి పాల్ ప్రేమానందరెడ్డి, మియ్యపురం సాంబమూర్తి, ఎరుకొండ సుధాకర్, మద్దెల సదానందం, దాసరి రవీందర్, దాసరి రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, భిక్షపతి, భద్రయ్య, కోటయ్య, నర్సయ్య, జ్యోత్స్న, ధనలక్ష్మి, రుద్రమదేవి, రాజేంద్రమ్మ, నీలమ్మ, గణపతి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, చరణ్‌కుమార్, అనిల్‌కుమార్, రమేష్ బాబు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి


టేకుమట్ల: గణపతి మండపం వద్ద ఎస్సై గోగికారి ప్రసాద్

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి మండల పరిధిలో వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ నరేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసు సూచనలు పాటించాలని, విగ్రహాలను మధ్యాహ్నం 12 గంటలలోపు నిమజ్జనానికి తరలించాలన్నారు. మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనవద్దని సూచించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో నిమజ్జనానికై నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే విగ్రహాలను నిమజ్జనం చేయాలన్నారు. మైక్ పర్మిషన్ తీసుకుని అనుమతికి మించిన సౌండ్ పెట్టరాదని తెలిపారు.

టేకుమట్ల: గణపతి విగ్రహ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లోని గణపతి మండపాల వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం చోట లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. డీజేలకు అనుమతి లేదు కావున ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంతోషకరమైన వాతావరణంలో స్నేహపూర్వక భావంతో ప్రతీ ఒక్కరు కలిసి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ సుమన్, మహేందర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మొగుళ్లపల్లి: వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై అశోక్ ఉత్సవ కమిటీలకు సూచించారు. ఆదివారం మండలంలోని వాగులు, చెరువులు, కుంటలను పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని అన్నారు. డీజేలకు ఎటువంటి అనుమతి లేదని, మద్యం సేవించి ఘర్షణలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి


సమావేశంలో మాట్లాడుతున్న నేరెళ్ల శంకర్

ములుగు: వెంకటాపురం(ఎం) పోలీసు స్టేషన్ పరిధి పెరికపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధ ఒంటరి మహిళను అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధితుడు మాదం శివకుమార్‌ను చట్ట ప్రకారం కఠిన శిక్షపడేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో నగరపు రమేష్, బండి మధు, గుమ్మడెల్లి లక్ష్మణ్, గూడెల్లి ఓదేలు, నాంపల్లి స్వామి, వైనాల సదానందం, పైడిపల్లి కుమార్, కొమ్ముర్రాజు వెంకన్న, రామేశ్, శ్రీకాంత్, నరేశ్, భిక్షపతి, ప్రవీణ్, సృజన్, స్వామి, లెనిన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలను పట్టించుకోని ప్రభుత్వాలు


మాట్లాడుతున్న ప్రతాప్

వాజేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదివాసీలను పట్టించుకోవడం లేదని ధ్వానా సంక్షేమ పరిషత్ (జీఎస్‌పీ) జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు. మండల పరిధిలోని కొంగాల గ్రామంలో ఆదివారం జీఎస్‌పీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లాలో ఆదివాసీ మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళపై గిరిజనేతరులు దాడులు చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. అత్యాచార ఘటనపై మానవ హక్కుల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో అనిల్, ప్రవీణ్, జగదీశ్ ఉన్నారు.

కొనసాగిన అన్నదానాలు


రేగొండలో అన్నదానం చేస్తున్న వేణుగోపాల స్వామి యూత్ సభ్యులు


కాటారం: భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద..


చిట్యాలలో

కాటారం: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని కాటారం భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద గుండా శ్రీశైలం జ్ఞాపకార్థం ఆయన కుమారులు శరత్‌చంద్ర అన్నదానం చేశారు. ఆదర్శ నగర్‌కాలనీలో మహిళలు అన్నదానం నిర్వహించారు. గంగారం ఎక్స్‌రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద దీపోత్సవం చేపట్టారు. ఓం, స్వస్తిక్ ఆకృతిలో దీపాలు వెలిగించి స్వామి వారిని ఆరాధించారు. 101 రకాల నైవేద్యాలు తయారు చేసి గణనాథుడికి సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాటారం ఆలయ కమిటీ సభ్యులు మద్ది నవీన్, చీర్ల శ్రావణ్‌కుమార్, పులి అశోక్, పెండ్యాల శ్రీరాములు, బీరెల్లి అంజయ్య, దోమల శ్రీనివాస్, ఆదర్శ్‌నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్, అధ్యక్షుడు ఎడ్ల సతీశ్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీ, జూకల్, చల్లగరిగ, గిద్దెముత్తారం, కై లాపూర్ గ్రామాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజుకుమార్, సృజన్, సురేష్, రాకేశ్, రమణ, మహేష్, నవీన్, సుమన్, వెంకటేశ్, సాయి, నితిన్ తిరుపతి పాల్గొన్నారు.

రేగొండ(కొత్తపల్లిగోరి): గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాల వద్ద పూజలు కొనసాగుతున్నాయి. కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో యూనిక్ యూత్, రెబల్ యూత్ రేగొండలో వేణుగోపాల స్వామి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల కోటి, సుదర్శన్, సునీల్, వినయ్, వాసు, సిద్ధు, మనోహర్, సందీప్, నగేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ఎస్టీకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నప్రసాదం అందజేశారు. ఆదివారం చివరి రోజు వినాయకుని వద్ద ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వెంకటేశ్వర్లపల్లి: పూజలు చేస్తున్న భక్తులు


కాళేశ్వరంలో..


కొత్తపల్లిగోరిలోని యూనిక్‌యూత్ ఆధ్వర్యంలో..

కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గం

వాజేడు: మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా అధ్యక్షుడు పాదిలి సత్యనారాయణ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కంబాల పల్లి కొండయ్య, ఉపాధ్యక్షుడిగా బొగ్గం బాబు, కార్యదర్శిగా బల్సుపాటి రాములు, కోశాధికారిగా దామరకుంట రాంబాబు, మండల ఇన్‌చార్జ్‌గా తొర్రెం శ్రీనులను ఎన్నుకున్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
కె. సుధాకర్ (ACO) : 9177258410